A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 116 ఆదివారం నవంబర్ 12- 2023 పేజీలు 4. వేల :4 /



## అభ్యర్థుల ఖరారులో జగన్ కొత్త ఫార్ములా..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 11:

వై నాట్ 175. ఇదీ సీఎం జగన్ నినాదం. ప్రతిపక్షాలు కూటమిగా వచ్చినా తనదే విజయమనే ధీమాతో జగన్ ఉన్నారు. అదే సమయంలో పూర్తిగా అలర్ట్ అయ్యారు. పార్టీ - పాలనా పరంగా ప్రతీ అంశంలోనూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపికలో ఊహించని సమీకరణాలతో ముందుకు వెళు_న్నారు. అసెంబ్లీతో పాటుగానే లోక్ సభ అభ్యర్థుల ఎంపిక పైన ఫోకస్ చేసారు. కొందరు సీనియర్లు..మంత్రులను లోక్ సభ బరిలో దించేందుకు నిర్ణయించారు.ఎంపీ - ఎమ్మెల్యే అభ్యర్థుల కసరత్తు: అసెంబ్లీ -లోక్ సభ సీట్లలో ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకూడదనేది సీఎం జగన్ లక్ష్యం. ఇందులో ప్రాంతీయ - సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ గెలుపే ప్రామాణికంగా అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. టీడీపీ బలంగా ఉన్న నియోజకవర్గాల్లో ఊహించని అభ్యర్థులు తెర మీదకు వస్తున్నారు. కొందరు ప్రస్తుత ఎంపీలను అసెంబ్లీకి..కొందరు సీనియర్లను లోక్ సభకు పంపాలని సీఎం జగన్ దాదాపు నిర్ణయించారు.రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ ను నిడుదవోలు ఎమ్మెల్యేగా దింపే అవకాశం ఉంది. రాజమండ్రి ఎంపీగా మంత్రి చెల్లుబోయిన వేణు లేదా మాజీ మంత్రి కురసాల కన్నబాబు పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. వంగా గీత మరోసారి పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నారు. ఇదే సమయంలో చలమల శెట్టి సునీల్ రంగంలోకి దిగుతున్నారని పార్టీ వర్గాల సమాచారం. గుంటూరు, విజయవాడ స్థానాల్లో లోక్ సభ అభ్యర్థుల విషయంలో సీఎం జగన్ భారీ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇక, నర్సరావు పేట నుంచి ఆళ్ల అయోధ్యరామిరెడ్డి పేరు వినిపిస్తోంది. ఏలూరు ఎంపీ అభ్యర్థి మార్పు ఖాయమని చెబుతున్నారు. వైసీపీ నుంచి వచ్చే ఎన్నికల్లో బోళ్ల రాజీవ్ పేరు పరిశీలనలో ఉంది. నరసాపురం నుంచి అన్నీ అనుకూలిస్తే సినీ హీరో దివంగత క్రిష్ణంరాజు సతీమణి శ్యామలను బరిలోకి దింపేలా ఇప్పటికే మిథున్ రెడ్డి సంప్రదింపులు చేసారని తెలుస్తోంది.శ్యామల ఆసక్తిగా లేకపోతే గోకరాజు రామరాజు పేరు పరిశీలిస్తున్నారు. ఒంగోలు నుంచి కరణం బలరాంను బరిలోకి దించాలనేది సీఎం జగన్ ఆలోచన గా సమాచారం. హిందూపురం నుంచి ఎమ్మెల్సీ ఇక్బాల్ నుంచి ఎంపీగా పోటీ చేయించే అంశం పైన కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా టీఎస్ దీపిక పేరు ఖాయమైంది. అనంతపురం నుంచి ఎంపీగా ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ఖాయమని పార్టీలో ప్రచారం సాగుతోంది. విజయనగరం నుంచి మంత్రి బొత్సా ను బరిలోకి దింపటం పైన చర్చ సాగుతున్నట్లు సమాచారం. అయితే, బొత్స సతీమణికి ఇవ్వటం పైనా చర్చ జరుగుతోంది. అనకాపల్లి ఎంపీగా మాజీ ఎంపీ అవంతి శ్రీనివాస్ పేరు పరిశీలనలో ఉంది. కర్నూలు ఎంపీగా టీడీపీ సీనియర్ నేత కుటుంబం వైసీపీలోకి వస్తుండటంతో..వారికి కేటాయిస్తారని సమాచారం.ఇదే సమయంలో బుట్టా రేణుక పేరు పరిశీలనలో ఉంది. తిరుపతి, కడప, నంద్యాల, రాజంపేట, మచిలీపట్నం ఎంపీల స్థానాల్లో మార్పులు ఉండే అవకాశం లేదు. ఇక, శ్రీకాకుళం నుంచి మంత్రి ధర్మాన, స్పీకర్ తమ్మినేని పేర్లు పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. ఇదే సమయంలో బుట్టా రేణుక పేరు పరిశీలనలో ఉంది. నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి పేరు ఖాయమైంది. దీంతో..జగన్ చేస్తున్న ఎంపిక పైన పార్టీలో ఆశావాహుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.



## సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతి.

ఆంధ్ర ప్రగతి హైదరాబాదు నవంబర్ 11:
హైదరాబాద్లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నటుడు చంద్రమోహన్ మృతి చెందారు.హీరోగా 175 సినిమాల్లో నటించిన చంద్రమోహన్..మొత్తం 932 సినిమాలు చేసిన చంద్రమోహన్.. కథానాయకుడు, హాస్యనటుడు, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా వైవిధ్యమైన పాత్రలు పోషించిన చంద్రమోహన్.. ఆయన స్వస్థలం కృష్ణాజిల్లా పామిడిముక్కల గ్రామం.. 1966లో రంగులరాట్నం మూవీతో సినీ పరిశ్రమలోకి అడుగులు.. చంద్రమోహన్ పూర్తి పేరు మల్లంపల్లి చంద్రశేఖర్‌రావు

## చంద్రబాబు ఒకే దెబ్బకు మూడు పార్టీలను కొట్టనున్నారా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 11: తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పోటీ చేయకపోవడం వెనుక పెద్ద వ్యూహం ఉందా?చంద్రబాబు ఆలోచన మారిందా? ఒకే దెబ్బకు మూడు పిట్టలను కొట్టనున్నారా?డిసెంబర్ 3 తర్వాత ఏపీలో సైతం రాజకీయాలు మారనున్నాయా? రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇదే చర్చ నడుస్తోంది. రాజకీయ ప్రకంపనల కోసమే తెలంగాణలో టిడిపిని చంద్రబాబు పావుగా పెట్టారని విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు బిజెపి కి లైన్ క్లియర్ చేసేందుకే చంద్రబాబు తెలంగాణలో టిడిపిని పోటీ నుంచి తప్పించారని ప్రచారం జరుగుతోంది. అయితే అది కాకుండా వేరే వ్యూహంతో చంద్రబాబు ఉన్నారని తెలుస్తుండడం విశేషం.

ప్రస్తుతం ఏపీలో అధికార వైసిపి, విపక్ష టిడిపి, జనసేనలకు మాత్రమే చోటుంది. జాతీయ పార్టీలుగా ఉన్న బిజెపి, కాంగ్రెస్, వామపక్షాలు అంతంత మాత్రమే. ఇప్పుడున్న వైసీపీలో కాంగ్రెస్ నేతలే అధికం. కాంగ్రెస్ లో ఓ వెలుగు వెలిగిన నాయకులు అనివార్య పరిస్థితుల్లో జగన్ గూటికి చేరారు. కాంగ్రెస్ అంతటి ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ లేకపోయినా రాజకీయంగా సర్దుబాటు చేసుకుంటూ వస్తున్నారు. అయితే కొందరు కాంగ్రెస్ పార్టీ నాటి గురుతులను గుర్తు చేసుకుంటూ అయిష్టంగానే వైసీపీలో కొనసాగుతున్నారు. తెలుగుదేశం పార్టీతో ఉన్న సైద్ధాంతిక విభేదాలతో, స్థానికంగా ఉన్న పరిస్థితుల దృష్ట్యా వైసీపీలో కొనసాగాల్సిన పరిస్థితి ఉంది. ఇటువంటి తరుణంలో జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయితే మాత్రం.. ఏపీలో వైసిపి అసంతృప్త నేతలు కాంగ్రెస్ గూటికి చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.అందుకే ఈ విషయాన్ని గ్రహించిన చంద్రబాబు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందాలని బలంగా ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అప్పుడే జాతీయస్థాయిలో తనకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని భావిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీబలం పుంజుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.సరిగ్గా ఇదే సమయంలో తనను అరెస్టు చేయడం ద్వారా బిజెపి ఒకరకమైన అపవాదుని ఎదుర్కొంటోంది. పరోక్షంగా అది కాంగ్రెస్ పార్టీకి




లాభిస్తుంది. ఇటువంటి సమయంలో తెలంగాణలో టిడిపి పోటీ చేస్తే సెటిలర్స్ తో పాటు కమ్మ సామాజిక వర్గం ఓట్లు చీలిపోయే అవకాశాలు ఉన్నాయి. అదే టిడిపి పోటీ చేయకుండా ఉంటే ఆ రెండు వర్గాల ఓట్లు కాంగ్రెస్కు వెళ్లే అవకాశం ఉంది. అదే జరిగితే కాంగ్రెస్ విజయాన్ని తెలంగాణలో ఎవరు ఆపలేరు. బిజెపితో పాటు వీఆర్ఎస్ కు దారుణమైన దెబ్బ తగులుతుంది.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపు పొందితే దాని ప్రభావం ఏపీ పై ఖచ్చితంగా చూపుతోందని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. వైసీపీలో ఉన్న సీనియర్ నాయకులు, పూర్వాశ్రమంలో కాంగ్రెస్లో కీలక బాధ్యతలు చేపట్టిన నేతలు ఒక్కొక్కరు కాంగ్రెస్ గూటికి చేరితే%౯ా% వైసిపి మరింత బలహీనమవుతుందని.. అప్పుడు టిడిపి, జనసేన కూటమిఅధికారంలోకి వచ్చేందుకు మార్గం సుగమం అవుతుందని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. అయితే చంద్రబాబు అంచనాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి.

## స్థానికత గుర్తింపులో మార్పు.. మరో రెండు జోన్ల ఏర్పాటు కు ప్రభుత్వం.

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 11:

విద్యార్థుల స్థానికత గుర్తింపుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో మార్పులకు ఆమోదం లభించింది. జోన్ల వ్యవస్థలోనూ మార్పులు తీసుకొస్తూ నిర్ణయించారు. ఇప్పటి వరకు స్థానికత గుర్తింపుకు ఉన్న పదో తరగతి విద్యార్హతను ఏడో తరగతికి తగ్గించారు. దీని కారణంగా ఎక్కువ మందికి స్థానికుల కోట పరిధిలోకి చేరుతారు. వారికి ఉద్యోగ, ఉన్నత విద్య ప్రవేశాల్లో అవకాశాలు లభిస్తాయి.స్థానికత విద్యార్హత తగ్గింపు:ఏపీ ప్రభుత్వం స్థానికత..జోన్లపైన చర్చించి మార్పులకు ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఆరు నుంచి పదో తరగతి వరకు ఎక్కువ ఎక్కువ తరగతులు చదివారాన్న దాని పైన స్థానికత నిర్ధారిస్తున్నారు. ఈ ప్రకారమే ఉద్యోగ నియామకాలు..ఉన్నత విద్యలో ప్రవేశాలు కొనసాగుతున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడటం..ఉన్నత విద్య కోసం బయట ప్రాంతాలకు విద్యార్దులు వెళ్లటం వల్ల స్థానికులే అయినప్పటికీ చాలామంది స్థానికేతులుగా గుర్తింపు పొందాల్సి వస్తోంది. దీనిని అధిగమించేందుకు పది నుంచి ఏడో తరగతి వరకు విద్యార్హత స్థాయిని తగ్గించటం వల్ల ఎక్కువ మందికి స్థానికుల కోటా పరిధిలోకి చేరుతారు. దీంతో, వారికి ఉద్యోగ, ఉన్న విద్య ప్రవేశాల్లో అవకాశాలు లభిస్తాయి.

రెండు జోన్లు - మల్టీ జోన్లు:ప్రస్తుతం జోన్ -1 కింద ఉమ్మడి




శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ ఉన్నాయి. జోన్ -2 లో ఉమ్మడి గోదావరి, క్రిష్ణా ఉండగా, జోన్ -3లో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు ఉన్నాయి. అదే విధంగా జోన్ -4 కింద చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం ఉన్నాయి. తాజాగా రెండు జోన్లను అదనంగా పెంచటం వల్ల కొత్త జిల్లాలు జోనల్ వ్యవస్థలోకి వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రెండు మల్టీ జోన్లు ఉన్నాయి. ఒక జోన్ కింద ఉమ్మడి ఆరు జిల్లాలు, మరో జోన్ కింద ఉమ్మడి ఏడు జిల్లాలు ఉన్నాయి. వీటికి అదనంగా మరో రెండు మల్టీ జోన్లు రానున్నాయి. దీని వలన ప్రాంతీయ కార్యాలయాలు అదనంగా వస్తాయి. స్థానిక, జోన్ల పెంపు పై కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను రాష్ట్రపతి ఆమోదించాల్సి ఉంది. ఇది లాంచనప్రాయమే. తెలంగాణలోనే ఇదే విధంగా జరిగిందని అధికారులు గుర్తు చేస్తున్నారు.మంత్రివర్గం ఆమోద ముద్ర కేబినెట్ తాజాగా ఆమోదించిన ప్రభుత్వ సర్వీసులకు లోకల్ కేడర్స్ అండ్ డైరెక్ట్ రిక్రూట్ మెంట్ డ్రాఫ్ట్ ఆర్డర్ -2023 మేరకు డిస్ట్రిక్ట్ కేడర్ గా టీచర్లు, జూనియర్ అసిస్టెంట్స్, వారి సమానస్థాయి ఉద్యోగులు ఉంటారు. జోనల్ కేడర్ గా జూనియర్ అసిస్టెంట్లు, ఆపైన ఉన్నవారు..మల్టీ జోన్ పరిధిలో సెకండ్ లెవల్ గెజిటెడ్ అధికారులు, డిప్యూటీ కలెక్టర్ స్థాయి వారు, స్టేట్ లెవల్ కేడర్ ఉద్యోగులంతా మల్టీ జోనల్ పరిధిలోకి (ఏపీ సెక్రటేరియట్, హెచ్ఓడీలు, రాష్ట్ర స్థాయి సంస్థలు, కేపిటల్ ఏరియాలో పోలీసు కమిషనరేట్ ను మినిహాయించి) వస్తారు. దీని వలన 95 స్థానం పోస్టులు స్థానికులకు లభిస్తాయి. దీంతో, ఈ నిర్ణయాల పైన మంత్రివర్గం చర్చించి ఆమోద ముద్ర వేసింది.

## ఆ తప్పులకు 'సారీ' చెప్పేందుకు ఇక్కడికి వచ్చా:

### - ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు

వెబ్‌డెస్క్: బీజేపీ ప్రభుత్వ తొలి లక్ష్యం పేదరిక నిర్మూలన, సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అనే నినాదంతో ముందుకెళ్తున్నామని అని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.దేశానికి స్వాతంత్రం వచ్చాక ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి.. కానీ అణగారిన వర్గాలకు అండగా నిల్చింది, సామాజిక న్యాయం అమలు చేసింది కేవలం బీజేపీనేని అన్నారు. శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతోన్న మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..న్యాయం చేస్తామని చెప్పి గతంలో అనేక పార్టీలు మిమ్మల్ని వాడుకున్నాయి, మీ బాధలు పంచుకునేందుకే నేను ఇక్కడికి వచ్చానని అన్నారు. 30 ఏళ్ల మాదిగల పోరాటానికి నా సంపూర్ణ మద్దతు, గత పాలకుల తప్పిదాలకు క్షమాపణ చెప్పడానికి.. ఆ తప్పులను సరిదిద్దేందుకు ఇక్కడికి వచ్చానని అన్నారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ పోరాడుతున్నారు, వన్ లైఫ్ వన్ మిషన్‌లా పోరాటం చేశారని మోడీ కొనియాడారు



# మౌలానా అబుల్ కలాం చూపిన మార్గాలు అనుసరణీయం.

## -పట్టణ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 11:
మౌలానా అబుల్ కలాం చూపిన మార్గాలు అందరికీ అనుసరణీయం కావాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్ నందు భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, మైనార్టీల సంక్షేమ మరియు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలాన అబుల్ కలాం చిత్రపటానికి ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా తదితర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి మొదటి విద్యా మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 11 న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా పనిచేసి తన జీవితకాలంలో విద్యారంగానికి చేసిన కృషిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. వారు విద్యా రంగములో చేసిన సేవలు ఎనలేనివని ప్రశంసించారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో ఆజాద్ గ్రామీణ పేదలు మరియు బాలికలకు విద్య, వయోజన, అక్షరాస్యత, 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత సార్వత్రిక ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య, వృత్తిపరమైన శిక్షణతో సహా వివిధ రంగాలపై అబుల్





కలాం ఆజాద్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అలాగే మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యకు పెద్ద పీట వేస్తూ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా నంద్యాలలో 18 మున్సిపల్ పాఠశాలలను నాడు నేడు కార్యక్రమాల ద్వారా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా, పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన ఘనత వైయస్ఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసి వారి జీవితాలను మారుస్తున్నారన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడకుండా అమ్మఒడి ద్వారా 15000 రూపాయలు అందిస్తున్నారన్నారు. 470 కోట్ల రూపాయలతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడమే కాకుండా మొదటి సంవత్సరం క్లాసులను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆదర్శం తోనే రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో మార్పులు తీసుకొచ్చిందన్నారు.
డిఆర్ఓ పుల్లయ్య మాట్లాడుతూ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్యపాత్ర వహించిన వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. అనంతరం అతిధుల చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేసారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ డా. నౌమాన్, డి సి హెచ్ డా. జఫ్రుల్లా, మూడవ పట్టణ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్ చంద్రశేఖర్, ఎంఈఓ బ్రహ్మం, సాయిరాం రెడ్డి, విద్యా శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ డీకే శివకుమార్‌కు ఘన స్వాగతం పలికినలక్ష్మి నరసింహ యాదవ్ .

**--2024 లో దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పూజలు చేసిన జే.లక్ష్మి నరసింహ యాదవ్.**

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం నవంబర్ 11:
శనివారం నాడు దైవదర్శనానికి వచ్చిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి మరియు కర్ణాటక పిసిసి అధ్యక్షులు డీకే శివకుమార్ గారికి శ్రీశైలము లో నంద్యాల పార్లమెంట్ డీసీసీ అధ్యక్షుడు జంగిటి లక్ష్మి నరసింహ యాదవ్ మరియు కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కే.బాబురావు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి గారి తో నంద్యాల పార్లమెంట్ డీసీసీ అధ్యక్షులు లక్ష్మి నరసింహ తో,మరియు కే.బాబురావుతో చర్చించడం జరిగింది,అభిమానంతో ఇంతదూరం వచ్చి స్వాగతము పలికినందుకు చాలా సంతోషమని ,పార్టీ కొరకు కష్టపడే నాయకులను పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని తెలియ చేశారు రాబోయే 2024 ఎనికలలో రాహుల్ గాంధీని ప్రధాని మంత్రిని చేసుకోవడమే అంతిమ లక్ష్యంగా చేసుకుని ప్రతిబొక్క కార్యకర్త నాయకులు అభిమానులు ప్రతి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను కాంగ్రెస్ పార్టీ ఆశయాలను పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు అంతరం ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులతో ఫోటో దిగి ఆనందాన్ని పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ డీసీసీ అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్ గారు మాట్లాడుతూ దేశములో 2024 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి శ్రీ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని,ఆంధ్ర ,తెలంగాణ తో పాటు మిగిలిన రాష్ట్రాలలో కూడా అధికారంలోకి రావాలని ఆ శ్రీమల్లికార్జున స్వామి ఆశీస్సులు ఇవ్వాలని దేవున్ని కొరుకున్నామని తెలియచేశారు. అనంతరం నిరంతరం పార్టీ కొరకు కష్టపడుతూ దక్షిణ భారతదేశంలో ఒక దిక్షుచిగా ఎదిగారని



కొనియాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించాలని విన్నవించారు. అదే విధంగా అహోబిలం దేవస్థానం లక్ష్మి నరసింహ స్వామీ వారిని కూడా దర్శించుకోవాలని కోరారు. మరోకసరి వస్తా అని చెప్పారు .ఈ కార్యక్రమములో డీసీసీ ప్రధానకార్యదర్శి డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి,శ్రీశైలం కో ఆర్డినేషన్ సభ్యులు సయ్యిద్ ఆసర్ ఇస్మాయిల్ ,శ్రీశైలం మండలం ప్రధాన కార్యదర్శి దర్శనం చిన్నయ్య ,డిసీసీ ఉపాధ్యక్షులు కే. బాల స్వామి,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు పఠాన్ హబిబ్ ఖాన్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నాగ లింగం,కర్నూల్ జిల్లా ఎస్సీ అధ్యక్షులు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బతుకన్న ,పాణ్యము కో ఆర్డినేషన్ సభ్యులు వడ్డే సాంబ శివుడు,దస్తగిరి, ఆల్లగడ్డ కో ఆర్డినేషన్ సభ్యులు బరగొడ్ల హుస్సేన్,మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షంశు ల్,పసుపులేటి లక్ష్మి నరసింహ,డీసీసీ ఉపాధ్యక్షులు రమణ,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పి.శివ రాముడు, ప్యాపిలి మండల ఉపాధ్యక్షులు



సూర్యనారాయణ,మండల కార్యదర్శి లోక్ నాథ్, జలదుర్గం గ్రామ అధ్యక్షులు సిక్కెంనాగరాజు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లికార్జున,హుస్సేన్ పీరా , ఐ ఎన్ టి యు సి కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షడు జేమ్స్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఎస్ .లక్ష్మన్న,డోన్ సోషల్ మీడియా కన్వీనర్ మధు ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## - : కేటీఆర్ డిమాండ్

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అహంకారంతో మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాలా? ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. అర్ధరాత్రి, అపరాత్రి కరెంట్ వస్తే రైతన్నలు ఎంతగా ఇబ్బందిపడ్డారో అందరూ గుర్తించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మూడు నాలుగు గంటలకు మించి కరెంట్ వచ్చిందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో క్రాప్ హాలిడేలు, పవర్ హాలిడేలు ఉండేవని విమర్శించారు. కానీ ఈ రోజు రేవంత్ రెడ్డి మాట్లాడే మాటలు ప్రజలు స్పష్టంగా వినాలన్నారు. అమెరికాలో మూడు గంటల విద్యుత్ చాలని రేవంత్ చెప్పారని, సరే అక్కడ ఏదో చెప్పారని ఊరుకున్నా.. ఇక్కడ కూడా అదే మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణలో ఉన్నది చిన్న, సన్నకారు రైతులేనని, కాబట్టి 3 గంటల విద్యుత్ చాలని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం చెబుతోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడాదికి రూ.11వేల కోట్లను ఖర్చు చేస్తోందన్నారు. తమ వద్ద వరి ఉత్పత్తి భారీగా పెరిగిందన్నారు. అందుకే తెలంగాణ రైతు... కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాలా? ఆలోచించుకోవాలన్నారు. కేంద్రం మెడలు వంచి కేసీఆర్ ప్రాజెక్టులు కడుతున్నారన్నారు. మేమంతా రైతుల కోసమే పని చేస్తున్నామని, రైతుల భూముల రక్షణ కోసం ధరణి తీసుకు వచ్చామన్నారు. రైతు బీమా, రైతు బంధు తెచ్చామని, ప్రతి ఊళ్లో ప్రతి గింజను రైతు నుంచి కొంటున్నామన్నారు. ఆగమైనపోయిన రైతు బాగుండాలని తాము పోరాటం చేస్తున్నామన్నారు.




బీఆర్ఎస్ అంటే పండు కోతలు... కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలు అని కేటీఆర్ అన్నారు. రైతులకు మూడు గంటల విద్యుత్ అన్న కాంగ్రెస్ పార్టీని ఊరి పొలిమేరల వరకు తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు పొరపాటున అధికారం ఇస్తే ఆగం కావడం ఖాయమన్నారు. రైతులకు విద్యుత్‌పై ఇష్టారీతిన మాట్లాడిన రేవంత్ రెడ్డి బాహాటంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు ఒకరు మూడు గంటలు అంటే... మరొకరు ఐదు గంటలు అంటారని, తొలుత వారికి స్పష్టత రావాలన్నారు.



# మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు నివాళులర్పించిన లయన్స్ క్లబ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 11:
శనివారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో భారతదేశ మొట్టమొదటి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ.. అబుల్ కలాం ఆజాద్ దేశంలో స్వాతంత్రం వచ్చిన తరువాత విద్యా వ్యాప్తికి విశేష కృషి చేసిన వ్యక్తి అని ఐఐటీలు, సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ, లలిత కళల అకాడమీ, యు జి సి వంటి సంస్థలను ఏర్పాటు చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ సంవత్సరం విద్యా దినోత్సవ ప్రత్యేక నినాదంఎంబ్రేస్ ఇన్నోవేషన్స్‌లో భాగంగా సృజనాత్మక, అభ్యుదయ బోధనా పద్ధతులకు ప్రాధాన్యత విద్యా విధానంలో ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పీవీ సుధాకర్ రెడ్డి సోమేశుల నాగరాజు జోన్ చైర్మన్ చందా చంద్రమోహన్ సీనియర్ సభ్యులు ఎంపీ వి రమణయ్య, చింతమాని లాలి స్వామి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 11:
కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి సమావేశం కార్యకర్తలు నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది సమావేశం అనంతరం శనివారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులను సన్మానించడం జరిగినది సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ దర్బార్ జాకీర్ ని, సీనియర్ జర్నలిస్టు సయ్యద్ ముస్తఫాని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ దాసరి చింతలయ్య సలీం నగర్ రఫీ జాను జాగో జాతీయ కార్యదర్శి మహబూబ్ బాషా, వి వాసు రియాజ్ భాషా జాకీరు ఆనంద్ బాబు, ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు మాట్లాడుతూ మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పూర్తి జీవితాన్ని దేశం కోసం దేశ రక్షణ కోసం పోరాడిన మహానుభావుడు అని స్వాతంత్రం కోసం 11 సంవత్సరాలు జైలు జీవితాన్ని గడిపి తన జీవితాన్ని మొత్తం దేశం కోసం అంకితం చేసిన మహానుభావుడని ఇలాంటి నాయకుల జయంతి సందర్భంగా సీనియర్ జర్నలిస్టులను సన్మానించడం మంచి పరిణామం అని అన్నారు అలాగే యువకులు విద్యార్థులు ప్రతి పౌరుడు ఇలాంటి మహానుభావుల అడుగుజాడల్లో నడవాలని కోరారు.
భారత జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించారు. తల్లి ఆలియా, తండ్రి మౌలానా ఖైరుద్దీన్. ఆజాద్ అసలు పేరు అబుల్ కలాం మొహిద్దీన్ ఖైరుద్దీన్. చిన్ననాటనే అరబిక్, పర్షియన్, టర్కిష్, ఉర్దూ భాషలలో ఆజాద్ మంచి పాండిత్యం సంపాదించారు. ఆయన తన 12వ ఏట 'నైరంగ్–ఎ–ఆలం' పత్రికను వెలువరించారు. ఆయన 13వ ఏటన అద్భుత సాహిత్య విమర్శను సృజియించి 'విద్యాగని, సలక్షణ శోభితుడు, మహాకవి, సాటిలేని విద్వాంసుడు'గా ప్రశంసలందుకున్నారు. 1904లో జరిగిన అఖిల భారత ముస్లిం విద్యాసదస్సులో, అఖిల భారత ముస్లిం పత్రికా సంపాదకుల సమావేశాల్లో పాల్గొనటంతో ఆజాద్ ప్రజా జీవితంలో ప్రవేశించారు. తొలుత ముస్లిం లీగ్ ఆలోచనలతో బయలుదేరిన ఆయన పరాయి పాలనకు స్వస్తి పలకాలంటే సాయుధ పోరాటమే శరణ్యమని భావించి పలు విప్లవ సంఘాలను ఏర్పాటు చేశారు. 1920 జనవరిలో మహాత్మాగాంధిని కలుసుకున్నాక తన విప్లవ బాటను వీడి అహింసా మార్గం చేపట్టారు. ఖిలాఫత్–సహాయనిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు. అబుల్ కలాం పలు గ్రంథాలను రాసి ప్రచురించి మహకవిగా, పండితునిగా, అద్భుత మేథాశక్తిగల ధార్మికవేత్తగా ఎనలేని ఖ్యాతిని ఆర్జించారు. జాతీయోద్యమం దిశగా ప్రజలను చైతన్యవంతుల్ని చేసేందుకు'అల్ హిలాల్','అల్ బలాగ్' లాంటి ఉర్దూ పత్రికలను వెలువరించారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని కలవరపెట్టిన ఈ పత్రికలు పలుమార్లు నిషేధానికి గురయ్యాయి. ఈ ఉద్యమాల సందర్భంగా ఆరంభమైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జైలు శిక్షల జీవితం పదేండ్ల ఏడు మాసాల పాటు దేశంలోని వివిధ జైళ్ళలో సాగింది. 1923లో ఢిల్లీలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలకు 35 సంవత్సరాల వయస్సులో మౌలానా ఆజాద్ అధ్యక్షత చేపట్టారు. 1927లో కాంగ్రెస్– ముస్లిం లీగ్‌ల మధ్య ఏర్పడిన సయోధ్యకు మౌలానా తోడ్పడ్డారు. 1939లో మరోసారి కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టి 1948లో స్వాతంత్ర్యం లభించేంత వరకు ఆ పదవి నిర్వహించిన మౌలానా ఆజాద్ చరిత్ర సృష్టించారు. ఆయన చివరివరకు వేర్పాటువాదాన్ని వ్యతిరేకించారు.
ఈ దేశ స్వతంత్ర భారతదేశంలో గాంధీజీ ఒత్తిడి విరీద 1947 జనవరి 15న ఆయన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. విద్యాశాఖ మంత్రిగా విలక్షణమైన విద్యా ప్రణాళికలను అమలుచేశారు. ఈనాడు అగ్రగామిగా వెలుగొందుతున్న అకడమిక్–సాంకేతిక విద్యా సంస్థలకు మౌలానా ఆజాద్ పునాదులు వేశారు. అటు స్వాతంత్ర్యోద్యమంలో, ఇటు స్వతంత్ర భారతదేశంలో విశిష్ట పాత్రలను నిర్వహించి, చరమాంకం వరకు హిందూ–ముస్లింల ఐక్యతను ప్రగాఢంగా వాంఛిస్తూ సాగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1958 ఫిబ్రవరి 22న కన్నుమూశారు.



# మౌలానా అబుల్ కలాం ఆదర్శాలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన జగనన్న.

## -ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 11:
నంద్యాల పట్టణంలోని ఆర్‌పి ఆర్‌ఎస్ నందు నేడు భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి మరియు మైనార్టీల సంక్షేమ మరియు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలాన అబుల్ కలాం చిత్రపటానికి ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. స్వతంత్ర భారతదేశానికి మొదటి విద్యా మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 11 న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ... మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా పనిచేసి తన జీవితకాలంలో విద్యారంగానికి చేసిన కృషిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు . వారు విద్యా రంగములో చేసిన సేవలు ఎనలేనివని ప్రశంసించారు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో, ఆజాద్ గ్రామీణ పేదలు మరియు బాలికలకు విద్య, వయోజన అక్షరాస్యత, 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత, తప్పనిసరి, సార్వత్రిక ప్రాథమిక విద్య , మాధ్యమిక విద్య , వృత్తిపరమైన శిక్షణ తోసహా వివిధ రంగాలపై అబుల్ కలాం ఆజాద్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అలాగే మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య కు పెద్ద పీట వేస్తూ విద్యారంగంలో విప్లాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా నంద్యాలలో 18 మున్సిపల్ పాఠశాలలను నాడు నేడు కార్యక్రమాల ద్వారా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా, పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసిన ఘనత వైయస్ఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసి వారి జీవితాలను మార్చిన వ్యక్తి జగనన్న అని తెలిపారు. అమ్మ ఒడి ద్వారా 15వేల రూపాయలు అందిస్తూ, పేద కుటుంబలకు చెందిన పిల్లలను చదివించుకోవడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 470 కోట్ల రూపాయలతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడమే కాకుండా మొదటి సంవత్సరం క్లాసులను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. నంద్యాలలో ఇంత అభివృద్ధి జరుగుతుంటే కొందరికి మాత్రం కనపడలేదని, వారు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఎవరు ఏమనుకున్నా నంద్యాలలో అభివృద్ధి పనుల గురించి ప్రజలందరికీ తెలుసు న్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆదర్శం తోనే జగనన్న విద్యావ్యవస్థలో మార్పులు చేశారని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ డా.నౌమాన్, డిఆర్ఓ పుల్లయ్య, డి సి హెచ్ డా. జఫ్రుల్లా, నంద్యాల మూడవ పట్టణ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్ చంద్రశేఖర్, ఎంఈఓ బ్రహ్మం , సాయిరాం రెడ్డి మరియు విద్యా శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లింలను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్11:
ముస్లిం హక్కుల పోరాట సమితి
రాష్ట్ర కార్యదర్శి. ఎస్ఎండి యూనుస్ అన్నారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
నేడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ దేశంలో ఉన్న ముస్లిం మైనార్టీ వర్గాల వారికి మైనార్టీ సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవం పేరుతో చేసింది ఏమీ లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ముస్లిం మైనార్టీలకు మోసం చేస్తున్నాయని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎండి యూనుస్ ఆరోపించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఉర్దూ రెండో అధికార భాషగా ప్రకటించి దేశంలో రాష్ట్రంలో ఎన్ని విద్యాసంస్థలు ఏర్పాటుచేసి విద్యా బోధన చేయుటకు ఉపాధ్యాయులను సిబ్బందిని నియమించారు అలాగే కేంద్రంలో ఉన్న ప్రభుత్వము ముస్లిం మైనార్టీ వర్గాల వారిపై అనేక విధాలుగా దాడి చేస్తున్న విద్యా పరంగా అని రాజకీయంగానే చట్ట పరంగానే అక్రమంగా హింసిస్తున్న విషయం దేశంలో ఉన్న ముస్లింలు అందరికీ తెలిసిందే చెప్పనవసరం లేదు అటువంటి ప్రభుత్వానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం దండాలు పెట్టి తన అక్రమ కేసులు రద్దు చేసుకొనుటకు ముస్లిం మైనార్టీలకు తాకట్టు పెట్టుకుని తప్ప న్యాయం చేయడం లేదని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎండి యూనుస్ విమర్శించడం జరిగిందిరాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లిం మైనార్టీల అమ్మాయిల పెళ్లిళ్లకు దుల్హన్ పథకం లక్ష రూపాయలు పెంచుతానని అధికారంలోకి వచ్చే ముందు గొప్పగా చెప్పుకొని అనేక షరతులతో అమలు చేస్తూ అది కూడా చేతకాక చేతులెత్తేసినారు రాష్ట్రంలో అనేక ఉర్దూ పటా పాఠశాలలో కళాశాలలో ఉపాధ్యాయులక్చర్ పోస్టులు ఖాళీగా ఉన్న నేటికీ పూర్తి చేయలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది ఏ విధంగా ఉర్దూ రెండో అధికార భాషగా చేయగలరని తెలియజేస్తున్న అలాగే ముస్లిం మైనార్టీలను నివసించే ప్రాంతాల్లో బడ్జెట్లో సబ్ ప్లాన్ ప్రకారం నిధులు ఖర్చు చేస్తూ అభివృద్ధి చేస్తామని తెలియజేసిన జగన్మోహన్ రెడ్డి నేటికీ అమలు చేయలేదు ఇలాగ అనేక సమస్యలు ముస్లిం మైనార్టీల పైన అత్యాచారాలు జరిగిన హత్యలు జరిగిన దాడులు జరిగిన నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు తప్ప న్యాయం జరగడం నంద్యాలలో ముస్లింలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు వాస్తవాలు తెలుసుకోండి మరియు నంద్యాలు లో మీరు ఇచ్చిన మాట అధికారంలో కి వస్తేనే ఇస్లామిక్ బ్యాంకు ద్వారా యువకులు ఐదు లక్షలు చెప్పడం జరిగింది ఇంతవరకు ఏ బ్యాంకు తెరవలేదు యువకులు మీ మాటలు నమ్మి ఓట్లు సామాజిక న్యాయం అంటే రాజకీయ నిరుద్యోగులైన ముస్లింలకు నాలుగు ఐదుగురికి ఉపాధి కల్పిస్తూ పోస్టింగులు ఇవ్వడం కాదని సామాజిక న్యాయం అందరికీ జరగాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి యూనుస్ తెలియజేస్తున్నరు



# ఈశ్వరునికే శఠగోపం పెడుతున్న ధర్మకర్త.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం నవంబర్ 11:
రుద్రవరం మండల కేంద్రంలోని పురాతన శివాలయం సుమారు 400 సంవత్సరాల చరిత్ర సుమారు 25ఎకరాల దేవాలయ భూములు కలిగిన భాస్కరా నందీశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఎక్కడపడితే అక్కడ చెత్తతో కూడిన పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి.శుభ్రపరచటానికి రోజుకు 2కూలీలు చొప్పున నిర్వాకులు లెక్కలు వేస్తూ డబ్బు దండుకుంటున్నారు.దేవాలయం నుంచి వస్తున్న నిధులు నిర్వాహకులు స్వాహా చేస్తున్నారు.హుండీ డబ్బులకు లెక్కలు ఉండవు,గత 6 సంవత్సరాలుగా హిట్లర్ పరిపాలన కొనసాగుతుంది.స్థానిక నివాసి దర్మకర్తను అని చెప్పుకుంటూ చేస్తున్న దౌర్జన్యం మితిమీరి పోతుంది.దేవుడి మన్యం వేలంపాటలు ద్వారా గవర్నమెంట్ కి సంవత్సరానికి సుమారు 6లక్షలు ఆదాయం వచ్చేది కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఆదాయం జేబులకు పరిమితమై దేవుడి మన్యం వేలంపాటలు పాడకుండా నిలిచిపోయిన భూములను స్వతహాగా కౌలుకు ఇచ్చి ఎండోమెంట్ కు కుచ్చుటోపీ పెట్టి ధనార్జనగా వ్యవహరిస్తున్న ధర్మకర్త వ్యహారం,కార్తీక మాసం కేవలం రెండు రోజులు మాత్రమే ఉందని భక్తులు గుడి లోపలికి వెళ్లాలంటే పాములు బెడద ఉంటుందని భయపడుతున్న సందర్భం ఇక్కడ నెలకొంది.అధికారులు నిర్వాహకుడిని తొలగించి శివుడిని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# ఓపి మాత్రం ప్రభుత్వ హాస్పిటల్.. వైద్యం మాత్రం సొంత హాస్పిటల్.




ఆంధ్ర ప్రగతి బనగానపల్లె నవంబర్ 11:
నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం ప్రభుత్వ హాస్పిటల్ నందు సూపర్ ఇంటెండ్ గా పనిచేస్తున్న డాక్టర్ సుజాత ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తూ ఇక్కడికి వచ్చిన గర్భిణీ స్త్రీలను ఇక్కడ సదుపాయాలు సరిగా లేవని తన సొంత హాస్పిటల్ కి పిలిపించుకొని వారికి నెల నెల ఆ టెస్ట్ లు ఈ టెస్టు అంటూ ప్రజల దగ్గర నుంచి వేలకు వేల ఫీజులు వసూలు చేస్తూ ప్రతి ఒక్కరికి సిజరింగ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నార ఆరోపించారు. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఆమెపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏ శివయ్య ,డి .శివ బాలకృష్ణ ,అబ్బాస్ ,ఎ ఐ టి యుసి కార్యదర్శి జి స్వామి ,సుబ్బయ్య, రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 11:
మున్సిపాలిటీలో పనిచేస్తూ చనిపోయిన మున్సిపల్ కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు లక్ష్మణ్ బీ కే మహమ్మద్ గౌస్ యూనియన్ అధ్యక్ష ,కార్యదర్శులు కృష్ణయ్య భాస్కరాచారి నాయకులు రామకృష్ణ, ఆదాము, బి బి లతోపాటు మున్సిపల్ కార్మికులు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ కే మహమ్మద్ గౌస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య భాస్కరాచారిలు మాట్లాడుతూ 100 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తూ మే నెల 29వ తేదీ బి.తులసి రామ్ అనే కార్మికుడు మరణించడం జరిగింది. అదేవిధంగా అక్టోబర్ 1న తేదీ పి.బసవయ్య అనే కార్మికుడు మృతి చెందడం జరిగింది. వీరి కుటుంబాలకు వీరు ఉద్యోగం చేస్తూ కుటుంబాలను పోషించే వారు వీరు మృతి చెందడం వలన ఆ కుటుంబాలు రోడ్డున పడడం జరిగింది. కావున మున్సిపాలిటీలో సేవ చేస్తూ చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి. ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, మున్సిపాలిటీలో ప్రజలకు సేవ చేస్తూ ఏళ్ల తరబడి పనిచేస్తూ అన్ని రకాల అర్హతలు ఉన్న కార్మికులకు స్కిల్డ్ , సెమీస్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, ఈ రెండు సమస్యలను కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపేలా, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఆప్కాస్ లో పొందుపరిచేలా చర్యలు తీసుకోని కార్మికులకు న్యాయం చేయగలరని, ఆ కుటుంబాలను ఇబ్బందుల నుంచి కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# యువ కౌలు రైతు ఆత్మహత్య.




ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల నవంబర్ 11:
మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో జజ్జూరి అరుణ్ కుమార్ వయసు 25 అను యువ కౌలు రైతు వ్యవసాయం లో నష్టాలు సంభవించి వర్షాలు కురవక పోవడం చేసిన అప్పులు వడ్డీ అధికం అయ్యి మానసిక ఒత్తిడికి తట్టుకోలేక పురుగుల మందు తాగి అత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు.తల్లి తండ్రి భార్య పిల్లలను కుటుంబాన్ని పోషించాల్సిన యువకుడు చిన్న వయసులోనే తిరిగి రానీ లోకాలకు వెల్లారని బందు మిత్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కో బాధిత కుటుంబానీకి వైఎస్సార్ భీమ కింద ఆర్థిక సహాయం చేసే అధుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు తెలిపారు.

# మద్యం లారీ బోల్తా.. ఎగబడిన జనం.



ఆంధ్ర ప్రగతి విశాఖపట్నం నవంబర్ 11:
విశాఖ నగర పరిధిలోని మధురవాడలో మద్యం లారీ బోల్తా పడింది. ఆనందపురం నుంచి విశాఖ నగరంవైపు వెళ్తున్న మద్యం లారీ మధురవాడ వద్దకు రాగానే బోల్తా పడింది. ఎదురుగా వెళ్తున్న మరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో లారీ డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న మద్యం సీసాలన్నీ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ఇది గమనించిన స్థానికులు, పలువురు వాహనదారులు ఒక్కసారిగా ఎగబడ్డారు. ఎవరికి నచ్చినట్లు వారు మద్యం బాటిళ్లను తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో అక్కడే అందుబాటులో ఉన్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించారు. జనం గుమిగూడకుండా చర్యలు తీసుకున్నారు. వెంటనే మధురవాడ పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

# ఇరిగేల రాంపుల్లా రెడ్డి కి ఘన స్వాగతం పలికిన జనసేన నాయకులు.




ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ నవంబర్ 11:
జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకొని ఆళ్లగడ్డ నియోజకవర్గ సీనియర్ రాజకీయ నాయకులు ఇరిగెల రాంపుల్లా రెడ్డి గారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన పార్టీలోకి చేరిన తర్వాత మొట్టమొదటిసారి నియోజకవర్గానికి విచ్చేస్తున్న ఇరిగెల రాంపుల్లారెడ్డికి సిరివెళ్ల మండల జనసేన పార్టీ నాయకులు పసుల నరేంద్ర, జనసేన నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలకారు. ఈ సందర్భంగా మండల నాయకులు పసుల నరేంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి ఇరిగెల రాంపుల్లారెడ్డి గారు మైలేరి మల్లయ్య తోటి కలిసి కృషి చేస్తామని జనసేన పార్టీ అభ్యున్నతికి అందరం కలిసి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఆళ్లగడ్డ నియోజకవర్గం ఆళ్లగడ్డ పట్టణంలో జరిగిన జనసేన పార్టీ మీటింగ్ లో ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ లాంటి నిజాయితీగల నాయకులతో మనం కలిసి నడుద్దామని తెలిపారు.జనసేన పార్టీకి ఇది చాలా కలిసి వచ్చే అంశమని పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు మిగతా అభిమానులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.లికర్నూలు జిల్లా జనసేన పార్టీ సమన్వయకర్త చింత సురేష్ బాబు గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో, జమాల్ భాష,పెసరై చాంద్ బాషా,అశోక్,రఫీ, విజయ్, శేఖర్, రమేష్, ఇబ్రహీం ఖాన్, గౌస్ బాష, మాలి, గాజుల కుదుస్, నాగరాజు చెట్టి, బాలయ్య, మాలికాన్, జబీవుల.

## సంపాదకీయం

# ఇక తెలంగాణలో హోరాహోరీ పోరు !

శనివారం 11-11-2023

తెలంగాణలో నామినేషన్ల ఘట్టం ముగిసింది. ఇక ప్రచారం మాత్రమే మిగిలింది. ఇప్పటికే అన్ని పార్టీలో ప్రచారంలో దూసుకుపోతున్నాయి. అన్ని పార్టీల్లోనూ అటుఇటు దూకుడులు అగియిపోయాయి. ఇంకా కొన్నిచోట్ల కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఎటుదూకినా టిక్కెట్ వచ్చేది లేదు. అయితే ప్రత్యర్థిని దెబ్బ తీసేందుకు చేరికలకు ఇప్పటికీ ప్రాధాన్యం ఇవ్వబోతున్నారు. ఈ విషయంలో అధికార బిఆర్ఎస్ ముందు వరసలో ఉంది. ఎదుటి పార్టీని దెబ్బతీయడమే లక్ష్యంగా ఇలాంటి ఎత్తులు వేస్తున్నారు. పరస్పర విమర్శల తో ప్రచారాన్ని వేడెక్కించబోతున్నాయి. తెలంగాణలో గెలుపెవరిదన్నది పక్కన పెడితే గతంలో ఎప్పుడూ లేనంతగా గెలుపు కోసం మోరాహోరీ పోరు జరుగబోతున్నది. ముక్కోణపు పోటీ మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. అన్ని నియోజకవర్గాల్లో బిఎస్పీ పోటీకి దిగినా దాని ప్రభావం ఎలా ఉంటుందని ఇప్పుడే చెప్పలేం. ఎన్నికల ఫలితాల తరవాత ఆ పార్టీ ప్రభావం ఏమేరకు ఉందని మాత్రమే విశ్లేషించగలం. ఇకపోతే తెలంగాణను బంగారు తునకగా మార్చామని, ప్రకటించుకున్న బిఆర్ఎస్..దశాబ్దకాలంగా అధికారంలో ఉంటూ..కుటుంబ పాలన కొనసాగిస్తోంది. కెసిఆర్ కుటుంబంలోని వారికే అధికారం దగ్గరగా ఉంది. ఇప్పుడు గడీల పాలనకు.. తెలంగాణ ఆత్మగౌరవానికి అంటూ ప్రచారాలు మొదలయ్యాయి. ఇకపోతే తెలంగాణ సెంటిమెంట్‌కు ఈ ఎన్నికల్లో స్థానం లేదు. దానిని ఉపయోగించుకునే అర్హతను కూడా కెసిఆర్ కోల్పోయా రు. ఆయన తెలంగాణ సెంటిమెంట్‌ను ప్రయోగించినా పట్టించుకునే స్థితిలో ప్రజలు లేరు. తెలంగాణ వ్యతిరేకులంతా ఏకమయ్యారన్న వాదనను కూడా ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు. మొత్తంగా ఈ పదేళ్ల అంటే రెండు టర్మ్‌ల కెసిఆర్ పాలనకు ఇదో పరీక్ష . బిఆర్ఎస్ పాలన ఎలా ఉందన్నది ప్రజలు తేల్చ బోతున్నారు. డబ్బులు కూడా విపరీతంగా వెదజల్లి ఎన్నికల్లో గెలవాలన్న ప్రయత్నాలు కూడా ఉన్నాయి. అలాగే గెలుపు గుర్రాల ఎంపిక లక్ష్యంగా అన్ని పార్టీలు బాగానే కసరత్తు చేశాయని చెప్పుకుం టున్నాయి. ఇందుకోసం ఆశావహుల పనితీరు, బలాబలాలు, సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుని టిక్కెట్లు కేటాయించినట్లు ప్రకటించు కున్నాయి. ఈ ఎన్నికల్లోనూ ప్రధాన పార్టీలు విజయమే లక్ష్యంగా మార్పు మంత్రం పఠించి పలువురు అభ్యర్థులను మార్చాయి. మొత్తంగా 119 నియోజకవర్గాల్లో ఎవరెవరు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారనే విషయం అసెంబ్లీ ఎన్నికల పోటీ ముఖచిత్రం స్పష్టమైంది. తెలంగాణ ఏర్పడ్డ తరవాత వరుసగా ఇప్పుడు మూడోసారి అసెంబ్లీ జరుగుతున్న ఎన్నికలు జరుగ బోతున్నాయి. మూడు పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లు పోటీ నెలకొంది. రాష్ట్రం ఏర్పడ్డాక వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్... మళ్లీగెలిచి హ్యాట్రిక్ సాధించాలనే పట్టుదలతో ఉంది. టిఆర్ఎస్ జాతీయ పార్టీగా ప్రకటిం చుకున్న తర్వాత బీఆర్ఎస్‌కు ఇదే తొలి పోటీ కావడం గుర్తించాలి. అలాగే బిఆర్ఎస్‌గా ప్రకటించాక కూడా ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా బిఆర్ఎస్ పోటీ చేయలేదు. కర్నాటక ఎన్నికల్లో పోటీ లేదు. అలాగే ఇప్పుడు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలకు కూడా పార్టీ దూరంగా ఉంది. మరోవైపు కర్నాటకలో గెలిచిన జోష్‌లో ఉన్న కాంగ్రెస్.. ఈసారి వినూత్నంగా అడుగులేస్తోంది. ఆరు గ్యారెంటీలను ప్రకటించింది. మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించింది. కర్నాటక సిఎం సిద్దరమాయ్య సమక్షంలో కెసిఆర్ పోటీ చేస్తున్న కామారెడ్డి వేదికగా బిసి డిక్లరేషన్ కూడా ప్రకటించింది. తెలంగాణ ఇచ్చిన తమకు ఒక అవకాశం ఇవ్వాలంటూనే.. ఆరు గ్యారంటీలతో పాటు డిక్లరేషన్లను ప్రజల ముందుంచింది. రెండేండ్లుగా తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టిన బీజేపీ.. ఈసారి బీసీని సీఎం చేస్తామనే నినాదంతో అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగింది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి పొత్తుల తీరు కూడా మారింది. బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఫ్రెండ్లీగా బరిలోకి దిగాయి. ఎంఐఎంతో తమకు స్నేహపూర్వక పోటీ ఉంటుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందుగానే ప్రకటించారు. అనూహ్యంగా ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోని బీఎస్పీ ఈసారి రాష్ట్రమంతటా పోటీ చేస్తున్నది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సిర్పూర్ నుంచి బరిలో నిలిచారు. ఎంఐఎం తమకున్న ఏడు సిట్టింగ్‌స్థానాలతో పాటు మొత్తం 9 చోట్ల అభ్యర్థులను బరిలోకి దింపింది. మొత్తంగా ఇదీ ఎన్నికల్లో పోటీ పరిస్థితి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రెండుసార్లు అధికారంలోకి వచ్చిన భారాస హ్యాట్రిక్ సాధించడానికి కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్, భాజపా కూడా గతంతో పోలిస్తే సీట్ల కేటాయింపునకు ఈసారి విస్తృతంగా కసరత్తు చేశాయి. అంతర్గత సర్వేలను నిర్వహించాయి. వాటి ఆధారంగా గెలిచే అవకాశాలు, గట్టి పోటీ ఇచ్చే సత్తా ఉన్న వారిపై నమ్మకంతో కేటాయింపులు జరిపాయి. మొత్తంగా అభ్యర్థులు ఎలా ఉన్నా..ఇక అధికార బిఆర్ఎస్‌కు పరీక్షా సమయం ఇది. దీనిలో నెగ్గడానికి నేరుగా ప్రజలు అంతసులువుగా ఓటేస్తారన్న అవకాశం లేదు. తమ విధానాలు మార్చుకోకుండా తాయిలాలు ప్రకటించినా విశ్వసించడం లేదు. మొత్తంగా అటు, బిజెపి, ఇటు కాంగ్రెస్ బిఆర్ఎస్ విజయావకాశాలకు గండి కొట్టడం ఖాయం. పోటీకూడా హోరాహోరీగా ఉంటుందని ఇప్పటికే జరుగుతున్న ప్రచారంతో స్పష్టం అయ్యింది.

# కరీంనగర్ జిల్లాలో ఇద్దరు ఎంపిల పోటీ

**రంగంలో బండి సంజయ్, ధర్మపురి అర్వింద్‌లు**

**విద్యాసాగర్ రావు తనయుడు వికాస్ రావు పోటీ**

**మొత్తం 307 మంది నామినేషన్లు దాఖలు**

కరీంనగర్,నవంబర్11 :
అసెంబ్లీ ఎన్నికల్లో కీలక ఘట్టం ముగిసింది. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ పక్రియ శుక్రవారంతో ముగిసింది. దీంతో అభ్యర్థులు ప్రచారంపై ఇక మరింత ఫోకస్ పెట్టనున్నారు. 2018 ఎన్నికల్లో మొత్తంగా 211 మంది నామినేషన్లు వేయగా.. ఈసారి ఆ సంఖ్య 307కి చేరింది. గతంతో పోలిస్తే గుర్తింపు పొందిన పార్టీలు, స్వతంత్రుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఉమ్మడి కరీంనరగ్ జిల్లా ఇద్దరు బిజెపి ఎంపిలు రంగంలో నిలిచారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కరీంనగర్‌లో మంత్రి గంగులను ఢీకొనబోతున్నారు. కోరుట్లలో నిజామబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ బరిలోకి దిగారు. వేములవాడనుంచి మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు తనయుడు వికాస్ రావు రాజకీయ అరంగేట్రం చేస్తున్నారు. నామినేషన్ల పక్రియ పూర్తి కావడంతో అభ్యర్థులు ఇక ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు. తమ గుర్తులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జోరుని చూపించబోతున్నారు. స్వతంత్ర అభ్యర్థులు మాత్రం ఈ నెల 15న తమకు కేటాయించే గుర్తుల ఆధారంగా ప్రజలను ఓట్లు అడిగేందుకు ఇళ్ల వద్దకు వెళ్లనున్నారు. ఈ నెల 30వ తేదీన ఎన్నికలు జరుగనుండటంతో ప్రచారానికి ఉన్న కొద్దిరోజుల సమయాన్ని చాలా కీలకంగా ప్రచారం చేయబోతున్నారు. ఇప్పటికే ఒక దఫా గ్రామాలు, పట్టణాల్లో పర్యటించిన అభ్యర్థులు మరోసారి ప్రచార షెడ్యూల్‌ను సిద్ధం చేసుకుంటున్నారు. ముఖ్యనేతల ను ఆహ్వానించడంతోపాటు రోడ్‌షోలు, సభలు, సమావేశాలతో ఎన్నికల సందడిని మరింతగా పెంచబోతున్నారు. నాలుగు జిల్లాల పరిధిలోని 12 అసెంబ్లీ స్థానాల్లో బరిలో నిలిచేందుకు మొత్తం 307 మంది అభ్యర్థులు 568 సెట్లను దాఖలు చేశారు. ప్రధాన పార్టీలైన భారాస, కాంగ్రెస్, భాజపా, బీఎస్పీల తరపున అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు నామినేషన్లు వేశారు.వీరితోపాటు ఇతర గుర్తింపు పొందిన పార్టీల తరఫున కొందరు, స్వతంత్రులు ఇంకొందరు పోటీకి ఉత్సాహాన్ని చూపించారు. గురువారం వరకు 187 మంది నామినేషన్లు వేయగా.. చివరి రోజున ఏకంగా 119 మంది కొత్తగా నామినేషన్లను వేశారు. భాజపా వేములవాడ టికెట్ తుల ఉమకు మొదట ప్రకటించి తీరా నామినేషన్ సమయానికి బీ-ఫాంను చెన్నమనేని వికాస్‌రావుకు అందించింది. దీంతో తుల ఉమ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్‌ను దాఖలు చేశారు. పెద్దపల్లిలో భాజపా అభ్యర్థిగా దుగ్యాల ప్రదీప్ నామినేషన్ వేశారు. నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ముగియడంతో వచ్చిన వాటిని ఈ నెల 13న పరిశీలించి అర్హులెవరనేది తేల్చనున్నారు. రెండు రోజులు వరుసగా సెలవు దినాలు (రెండో శనివారం, ఆదివారం) కావడంతో సోమవారం రోజున ఆయా నియోజకవర్గాల వారీగా ఎన్నికల అధికారి సమక్షంలో అధికారులు ప్రతి అభ్యర్థి నామినేషన్‌తోపాటు, అఫిడవిట్, పార్టీల తరపున అందించే బీ-ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. అదే రోజు సాయంత్రం తిరస్కరణకు గురైన వారి జాబితాను, అర్హుల జాబితాను కార్యాలయాల వద్ద నోటీసు బోర్డులో అతికిస్తారు. వెబ్‌సైట్‌లోనూ వివరాల్ని పొందుపరుస్తారు. ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరైనా నామినేషన్‌ను ఉపసంహరించుకునేందుకు గడువునిస్తారు. ఉపసంహరణ పక్రియ పూర్తవగానే బరిలో ఉండే అభ్యర్థులకు గుర్తులను కేటాయించి బ్యాలెట్ నమూనాను కార్యాలయాల వద్ద ప్రదర్శిస్తారు.

# కాంగ్రెస్ పార్టీకి చావోరేవో

**వ్యూహాత్మకంగా అభ్యర్థుల ఎంపిక**

**గెలుపు లక్ష్యంగా పథకాల ప్రకటన**

**అన్ని పార్టీల్లోనూ అభ్యర్థుల ఎంపికలో మార్పులు**

హైదరాబాద్,నవంబర్11 :
కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలు చావోరేవో కావడంతో చాల వ్యూహాత్మ కంగా అడుగులు వేస్తోంది. కర్నాటకలో గెలుపుతో కాంగ్రెస్ అధిష్టానం కూడా తెలంగాణపై ఫోకస్ పెట్టింది.రాహుల్, ప్రియాంకలు ప్రరచారంలోకి దిగారు. కర్నాటక సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్‌లు కూడా ప్రచారంలోకి దిగారు. మరికొందరు నాయకులు ప్రచారంలో పాల్గొనబోతున్నారు. ఇప్పటికే బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపింది. పార్టీనుంచి వెళ్లిపోయే వారిని పట్టించుకోలేదు. కాచివడపోసి నట్లుగానే అభ్యర్థులను రంగంలోకి దింపినట్లు పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ప్రకటించారు. గెలుపే లక్ష్యమని అన్నారు. సంప్రదాయానికి భిన్నంగా కాంగ్రెస్ పార్టీ ఈసారి దాదాపు 50 మంది అభ్యర్థులను మార్చింది. అధికారంలోకి రావాలన్న తపనతో పకడ్బందీ కసరత్తు చేపట్టింది. దరఖాస్తులను ఆహ్వానించి రాష్ట్ర, జాతీయస్థాయిలో వడబోసి బలమైన అభ్యర్థులను ఎంపిక చేసింది. గీతారెడ్డి, జానారెడ్డి వంటి సీనియర్లు స్వచ్ఛందంగా తప్పుకోగా.. మరికొన్నిచోట్ల విజయావకాశాలు లేవని కొంతమంది సీనియర్లకు అధిష్ఠానం టికెట్లను నిరాకరించింది. సీనియర్ లీడర్లు జానారెడ్డి, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి ఈసారి ఎన్నికలకు దూరంగా ఉండి తమ వారసులను పోటీకి దింపారు. పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలను మార్చకున్నా.. గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులను మాత్రం మార్చింది. రేవంత్‌రెడ్డి రెండు స్థానాల్లో పోటీ చేస్తుండటం తో మాజీ మంత్రి షబ్బీర్ అలీని కామారెడ్డి నుంచి నిజామాబాద్ అర్బన్‌కు మార్చింది. పార్టీలో కొత్తగా చేరిన వారికి, బలమైన అభ్యర్థులకు సీనియర్ల స్థానాల్లో అవకాశాలు కల్పించింది. ఫలితంగా జనగామలో పొన్నాల లక్ష్మయ్య, వనపర్తిలో చిన్నారెడ్డికి టికెట్లు ఇవ్వలేదు. సిర్పూర్, చెన్నూరు, ఖానాపూర్, బోథ్, నిర్మల్, ఆదిలాబాద్, ముథోల్, ఆర్మూర్, బాల్కొండ, జుక్కల్, బాన్సువాడ తదితర 50 స్థానాల అభ్యర్థులను మార్చింది. పొన్నాల పార్టీని వీడినా పట్టించుకోలేదు. కాంగ్రెస్ ఈసారి 118 స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపింది. వీరిలో ముగ్గురు ఎంపీలు, ఆరుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలుండగా.. 30 మంది ఇతర పార్టీల నుంచి వచ్చినోళ్లు ఉన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన 48 మంది అభ్యర్థులకు కాంగ్రెస్ ఈసారి మళ్లీ అవకాశ మిచ్చింది. పీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్‌రెడ్డి ఈసారి రెండు చోట్ల పోటీకి దిగారు. కొడంగల్‌తో పాటు కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై పోటీ పడుతున్నారు. ఎంపీలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అసెంబ్లీ బరిలో నిలిచారు. ఇక బిజెపి విషయానికి వస్తే..గత అసెంబ్లీ ఎన్నికల్లో 117 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ.. ఈసారి జనసేనతో పొత్తు పెట్టుకొని ఆ పార్టీకి ఎనిమిది స్థానాలు ఇచ్చింది. మిగతా 111 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎంపీలు బండి సంజయ్(కరీంనగర్), ధర్మపురి అర్వింద్ (కోరుట్ల), సోయం బాపురావు (బోథ్) అసెంబ్లీ బరిలో నిలిచారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తన సొంత సెగ్మెంట్ తో పాటు సీఎం కేసీఆర్‌పై గజ్వేల్ లో పోటీ చేస్తున్నారు. గోషామహల్ నుంచి రాజాసింగ్ మరోసారి పోటీకి దిగుతున్నారు. దుబ్బాక నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు మళ్లీ పోటీ చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్టీ పరిస్థితి కాస్త మెరుగు పడటంతో పోటీకి ఆశావహుల సంఖ్య పెరిగింది. ఇతర పార్టీల నుంచి భాజపాలోకి వచ్చిన వారూ పెరిగారు. అదే సమయంలో పార్టీలోని కొంతమంది పాత నేతలు వివిధ కారణాలతో పోటీకి దూరం అయ్యారు. గతంలో పోటీచేసిన అభ్యర్థులతో అంతగా ప్రభావంలేదని కూడా పార్టీ గుర్తించింది. ఈ సమీకరణాలన్నింటినీ సర్దుబాటు చేసే క్రమంలో పార్టీ అనేక చోట్ల కొత్త అభ్యర్థుల వైపు మొగ్గు చూపింది. కొత్త అభ్యర్థుల నుంచి ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులను ఆహ్వానించింది. వాటిపై క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ జరపడంతోపాటు సీనియర్లు, పార్టీ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంది. నామినేషన్ల పక్రియ ముగిసేవరకు అభ్యర్థుల ఎంపికను ప్రాధాన్య అంశంగా భావించి నిర్ణయం తీసుకుంది. 2018 ఎన్నికల్లో పోటీ చేసిన అత్యధిక అభ్యర్థుల స్థానాల్లో కొత్తవారికే టికెట్లు ఇచ్చింది. అంబర్‌పేటలో కిషన్‌రెడ్డి, ముషీరాబాద్‌లో కె.లక్ష్మణ్ పోటీకి దూరంగా ఉన్నారు. 23 స్థానాల టికెట్లను పాత అభ్యర్థులకే ఇచ్చింది. 8 స్థానాలను జనసేనకు కేటాయించింది. నిజామాబాద్ గ్రామీణం, నగరం, ఆర్మూర్, కోరుట్ల, సిరిసిల్ల, సిద్దిపేట, బెల్లంపల్లి, నిర్మల్, బోధన్, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బాల్కొండ, మహబూబ్‌నగర్, గద్వాల, వరంగల్ తూర్పు, పశ్చిమ తదితర 88 స్థానాల్లో కొత్తవారికి అవకాశం ఇచ్చింది. ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరి టికెట్ దక్కించుకున్న నేతలు 20 మంది ఉన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన 22 మంది అభ్యర్థులకు మళ్లీ టికెట్లు ఇచ్చారు. మిగతా స్థానాల్లో కొత్త అభ్యర్థులను పోటీకి దించారు. ఇక బిఆర్ఎస్ విషయానికి వస్తే.. 2018 ఎన్నికల్లో భారాస తన ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వలేదు. మరో 15 నియోజకవర్గాల్లోనూ మార్పులు చేసింది. ఈసారీ అదే మార్పును అవలంబించింది. వారిలో నల్లాల ఓదెలు(చెన్నూరు), బాబూమోహన్(అందోలు), కొండా సురేఖ(వరంగల్ తూర్పు), బొడిగె శోభ(చొప్పదండి), కనకారెడ్డి(మల్కాజిగిరి), సంజీవరావు (వికారాబాద్), ఎం.సుధీర్‌రెడ్డి(మేడ్చల్) ఉన్నారు. అనారోగ్య కారణాలతో మల్కాజిగిరి, వికారాబాద్ ఎమ్మెల్యేలను మార్చారు. మిగిలిన ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తితో టికెట్లు నిరాకరించారు. అభ్యర్థులను మార్చిన అన్ని స్థానాల్లో పార్టీ విజయం సాధించింది. చెన్నూరు, అందోలు, వరంగల్ తూర్పు, చొప్పదండి, మల్కాజిగిరి, వికారాబాద్, మేడ్చల్ స్థానాల్లో వరుసగా బాల్క సుమన్, చంటి క్రాంతికిరణ్, నన్నపనేని నరేందర్, సుంకె రవిశంకర్, మైనంపల్లి హన్మంత్‌రావు, మెతుకు ఆనంద్, మల్లారెడ్డిలకు టికెట్లు ఇవ్వగా వారంతా గెలిచారు. తాజా ఎన్నికల్లో గంప గోవర్ధన్(కామారెడ్డి), టి.రాజయ్య(స్టేషన్ ఘన్‌పూర్), ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి(జనగామ), అబ్రహాం(అలంపూర్), మదన్‌రెడ్డి(నర్సాపూర్), బేతి సుభాష్‌రెడ్డి (ఉప్పల్), మైనంపల్లి హన్మంత్‌రావు(మల్కాజిగిరి), రేఖానాయక్(ఖానాపూర్), కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు (కోరుట్ల), చెన్నమనేని రమేశ్‌బాబు(వేములవాడ), ఆసిఫాబాద్(ఆత్రం సక్కు), బోథ్ (బాపురావు)లకు టికెట్లు ఇవ్వలేదు, వారి స్థానాల్లో కేసీఆర్(సీఎం), కడియం శ్రీహరి(ఎమ్మెల్సీ), పల్లా రాజేశ్వర్‌రెడ్డి(ఎమ్మెల్సీ), విజయుడు, సునీతాలక్ష్మారెడ్డి. బండారి లక్ష్మారెడ్డి, రాజశేఖరరెడ్డి, భూక్యా జాన్సన్, కల్వకుంట్ల సంజయ్, సీహెచ్ లక్ష్మీనర్సింహారావు, కోవా లక్ష్మి, అనిల్‌జాదవ్‌లను నిలిపింది. అలాగే కొత్త అభ్యర్థులుగా... దుబ్బాకలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని, ములుగులో నాగజ్యోతిని, గోషామహల్‌లో నందకిశోర్‌వ్యాస్ బిలాల్‌ను, కార్వాన్‌లో కృష్ణను, చార్మినార్‌లో సలావుద్దీన్ లోడిని బరిలో నిలిపింది. హుజూరాబాద్‌లో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికి టికెట్ ఇచ్చారు. బీఆర్ఎస్119 స్థానాల్లో పోటీ చేస్తుండగా.. వీరిలో 90 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నారు. పార్టీ చీఫ్, సీఎం కేసీఆర్ తన సిట్టింగ్ స్థానం గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలోనూ పోటీ చేస్తున్నారు.ఖానాపూర్, కోరుట్ల, ములుగు, అలంపూర్, మలక్‌పేట, కార్వాన్, చార్మినార్ నియోజకవర్గాల్లో కొత్త అభ్యర్థులకు చాన్స్ ఇచ్చారు. ఉప్పల్, బోథ్ నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన అభ్యర్థు లను పోటీకి దించారు. హుజూరాబాద్, కామారెడ్డి, జనగామ, నర్సాపూర్, గోషామహల్, వేములవాడ, మల్కాజిగిరి నియోజకవర్గాల్లోనూ కొత్త అభ్యర్థులను పోటీకి దించారు. వైరాలో మాజీ ఎమ్మెల్యేకు చాన్స్ ఇచ్చారు. భద్రాచలం, మధిర, నాంపల్లి, బహదూర్‌పురా, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, మంథని, సంగారెడ్డి నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులకే మళ్లీ అవకాశం ఇచ్చారు.
మొత్తంగా మూడు పార్టీలు గెలుపు లక్ష్యంగా అభ్యర్థులను బరిలోకి దింపామని ప్రకటించుకున్నాయి.

# అభ్యర్థులకు తలనొప్పిగా ఇసి నిబంధనలు

**-40 లక్షల పరిమితితో తలపట్టుకుంటున్న అభ్యర్థులు**

హైదరాబాద్,నవంబర్11 :
అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి ఖర్చు రూ.40 లక్షలకు మించొద్దని భారత ఎన్నికల సంఘం విధించిన నిబంధన ఇప్పుడు మించిపోతోంది. అభ్యర్థులు ఇబ్బడిముబ్బడిగా ఖర్చు పెట్టినా పరిమితి ఆధారంగా లెక్కలు సిద్ధం చేస్తున్నారు. ఆ పరిమితికి కట్టుబడి ఖర్చు చేయడం అభ్యర్థులకు తలనొప్పిగా మారినా లెక్కల్లో నొక్కుళ్లు తప్పేలా లేవు. . వ్యయ పరిశీలకులు నియోజకవర్గాల్లో జరిగే ప్రతి రాజకీయ కార్యక్రమాన్ని దగ్గరుండి పరిశీలిస్తుండటంతో తమ లెక్క ఎక్కడ పెరిగిపోతుందోనని ఆందోళనకు గురవుతున్నారు. ర్యాలీలు, సమావేశాలు, వాహనాల వినియోగం, భోజనాలు, సభలు నిర్వహించడంపై ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ప్రచారంలో నేతలు ఎన్ని వాహనాలు ఉపయోగిస్తున్నారు, వెంట ఎంతమంది అనుచరులున్నారు, వారు పంపిణీ చేసే కరపత్రాలు, స్టిక్కర్లు, కండువాలు, ఇతరత్రా వస్తువులను వ్యయ పరిశీలకులు అంచనాగా లెక్కిస్తుంటారు. నేతలు, వారి కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్య, అవి ఎలాంటి వాహనాలనే వివరాలను నమోదు చేసుకుని.. వాటిని ఎన్నికల సంఘం నిర్దేశించిన రోజువారీ అద్దె మొత్తాన్ని అభ్యర్థుల ఎన్నికల ఖర్చులో జమ చేస్తారు. ఫంక్షన్‌హాళ్లలో సమావేశం నిర్వహిస్తే దాని అద్దెతోపాటు అక్కడికి వచ్చేవారు, వారికి వడ్డించిన భోజనాలు, టీ, కాఫీలు, నీళ్లు, బిర్యానీలు, ఇతరత్రా ఆహార పదార్థాలను వేర్వేరుగా అయ్యే ఖర్చు కూడా పద్దులో చేరుతుంది. ఈ నేపథ్యంలో వ్యయ పరిశీలకుల కళ్లుగప్పి ప్రచారం చేసేందుకు పలువురు అభ్యర్థులు ప్రయత్నిస్తుంటారు. అభ్యర్థులు కూడా రోజువారీ ఖర్చు వివరాలను ఎన్నికల సంఘానికి అందించాలి. చాలామంది వ్యయాన్ని తగ్గించి చూపుతుంటారు.
నామినేషన్ దాఖలైన రోజు నుంచి అభ్యర్థి ఖర్చును ఎన్నికల సంఘం లెక్కిస్తుంది. అప్పటివరకు వారి తరఫున జరిగే ప్రచార ఖర్చు పార్టీ ఖాతాలో చేరుతుంది. అందువల్ల కొందరు అభ్యర్థులు చివరి రెండు, మూడు రోజుల్లో దాఖలు చేస్తుంటారు. ర్యాలీలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ, హోర్డింగులు, బ్యానర్ల ఏర్పాటు, వాహనాల్లో ప్రచారం, కార్యకర్తలతో సమావేశాలు, ఇతరత్రాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి. జిల్లా ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటైన సువిధ కేంద్రాల్లో తీసుకోవాలి. అనుమతుల జారీ ఆలస్యమవుతోంది. 48గంటల్లో ఇస్తామని అధికారులు చెబుతుండగా అంతకు మించి సమయం పడుతోందని నేతలంటున్నారు. ప్రచారవేళ వాహనాలు మరమ్మతులకు గురైతే వాటిని ఆపేస్తున్నాం. ఆ విషయం వ్యయ పరిశీలకులకు చెప్పినా వారు అంగీకరించట్లేదు. నిలిచిన వాహనాలకూ రోజువారీ అద్దె లెక్కిస్తున్నారని, అవి అభ్యర్థి ఖర్చును రెట్టింపు చేస్తున్నాయంటున్నారు.

# హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్, నవంబర్ 11 :
హైదరాబాద్ లోని రాజేంద్రనగర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. సన్‌సిటీ వద్ద క్రాకర్స్ దుకాణంలో మంటలు చెలరేగాయి. దీంతో పక్కనే ఉన్న దుర్గా భవాని ఫుడ్‌జోన్‌కూ మంటలు వ్యాపించడంతో అందులో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో మరో మూడు దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. కాగా, ఒక్కసారిగా భారీ శద్ధం రావడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. మంటలు భారీగా ఎగసి పడటంతో జనాలు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని.. నాలుగు ÷ర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే ప్రమాద సమయంలో దుకాణాల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.